## హైడ్రా పేరుతో దౌర్జన్యం.. బాధితులకు అండగా ఉంటాం



**అమరావతి,:** తెలంగాణ వ్యాప్తంగా హైడ్రా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. హైడ్రా కూల్చివేతల్లో పేదల ఇళ్లు ఉన్నాయనీ.. వారు ఎందుకు నష్టపోవాలని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. తాజాగా ఇదే అంశంపై మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. హైడ్రా పేరుతో ప్రజలపై దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. అయితే.. సామాన్యులు నష్టపోతున్నారనీ.. తాము బాధితులకు అండగా ఉంటామన్నారు. అవసరమైతే లక్షమందితో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. కూల్చివేతల విషయంలో బాధితులకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని ఈటల రాజేందర్ ఈ సందర్భంగా కోరారు. చైతన్యపురి డివిజన్ న్యూమారుతీ నగర్ మూసీ పరివాహక ప్రాంతంలో ఈటల రాజేందర్ పర్యటించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందన్నారు. అధికారుల లెక్కల ప్రకారం చెరువులు, కుంటలు చుట్టూ ఉన్నది ప్రభుత్వ భూమి కాదన్నారు. ఏళ్లుగా ఉన్న పేదల ఇళ్లను కూల్చవద్దని ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. పేదలపై కనికరం లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. మూసీని సుందరీకరణ చేస్తే తమకు ఇబ్బంది లేదని, కానీ ఎన్నడో భూమి కొన్నవారు ఇప్పటికీ ఈఎంఐలు కడుతున్నారని చెప్పారు. అలాంటి వారికి నష్టం జరగకుండా అభివృద్ధి చర్యలు తీసుకోవాలని ఈటల రాజేందర్ సూచించారు.

## ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ అంశంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: ఢిల్లీలో వాయు నాణ్యత సరిగా లేని అంశంపై శుక్రవారం సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. వాయు నాణ్యతను పర్యవేక్షించడానికి, కాలుష్యాన్ని నియంత్రించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాయు నాణ్యత నిర్వహణ కమీషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, ఏజీ మాసిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. గాలిలోనే మొత్తం కలుషితం ఉన్నదని, ఎన్సీఆర్ రాష్ట్రాలకు చెప్పినట్లు ఎయిర్ క్వాలిటీ ప్యానెల్ పనిచేయడం లేదని జస్టిస్ ఓకా తెలిపారు. కమిటీలు ఏర్పాటు చేసి ఒక్క చర్య కూడా తీసుకోవడం లేదన్నారు. సీఏక్యూఎం పూర్తిగా పనిచేయలేదని చెప్పడం లేదని, కానీ అనుకున్న రీతిలో ఆ ప్యానెల్ పర్ఫార్మ్ చేయలేదని జస్టిస్ ఓకా వెల్లడించారు. శీతాకాల సమయంలో ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో తీవ్ర వాయు కాలుష్యం నమోదు అయ్యే విషయం తెలిసిందే. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల హర్యానా, పంజాబ్ రాష్ట్రాల నుంచి భారీ స్థాయిలో వాయు కాలుష్యం జరుగుతున్నది. మీరు తీసుకున్న చర్యల వల్ల కాలుష్యం తగ్గిందా అని సీఏక్యూఎం చైర్మెన్ రాజేశ్ వర్మను సుప్రీంకోర్టు అడిగింది.

## ప్రభుత్వానివి అసత్య ప్రచారాలని నిరూపిస్తాం



**అమరావతి,:** దైవ దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ చూడని రాక్షస రాజ్యం నడుస్తోందని అన్నారు. తిరుమల పర్యటన రద్దు తర్వాత తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. తిరుమల పర్యటనకు అనుమతి లేదని మా పార్టీ నేతలకు నోటీసులు ఇస్తున్నారని జగన్ అన్నారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఎప్పుడూ చూడలేదని వ్యాఖ్యానించారు. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా బీజేపీ శ్రేణులను రప్పిస్తున్నారని అన్నారు. లడ్డూల అంశాన్ని పక్కదారి పట్టించేందుకు డిక్లరేషన్ అంశాన్ని తీసుకొచ్చారని ఆరోపించారు. తిరుమల లడ్డూ గురించి టీడీపీ ప్రభుత్వం చెప్పేవన్నీ నిజాలు కావని తెలుస్తోందనీ.. రుజువులు కూడా ఉన్నాయని అన్నారు. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అసత్యాలు చెప్పడం దేనికి సంకేతమన్నారు జగన్. తిరుమల పవిత్రతను, శ్రీవారి ప్రసాదాన్ని రాజకీయం చేయడం ఇకనైనా మానుకోవాలని మాజీ సీఎం జగన్ సూచించారు. కూటమి ప్రభుత్వం అబద్ధాలు ప్రచారం చేస్తోందని నిరూపిస్తామని జగన్ అన్నారు. టీటీడీలో 6 నెలలకు ఒకసారి టెండర్లు పిలవడం దశాబ్దాలుగా జరుగుతున్నదే అని జగన్ అన్నారు. తక్కువ రేటుకు కోట్ చేసిన వారికి టీటీడీ టెండర్ ఖరారు చేస్తుందనీ.. దశాబ్దాలుగా జరుగుతున్న కార్యక్రమాన్ని వివాదాస్పదం చేస్తున్నారని అన్నారు. మరోవైపు క్వాలిటీ చెక్ చేయించాకే వాహనాలు తిరుమలకు వస్తాయన్నారు. కల్తీ ప్రసాదాలను భక్తులు తిన్నట్టుగా దుష్ప్రచారం చేస్తున్నారని జగన్ అన్నారు.

## గ్రేటర్ పరిధిలో పోస్టర్లు బ్యాన్ చేస్తూ జిహెచ్ఎంసి కమిషనర్ నిర్ణయం



**హైదరాబాద్, :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బ్యానర్లపై కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎలాంటి బ్యానర్లు అంటించవద్దని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పోస్టర్లు బ్యాన్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వాల్ పోస్టర్లు, వాల్ పెయింటింగ్స్ పై సీరియస్‌గా వ్యవహరించాలని సర్క్యులర్ జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. అంతేకాకుండా.. సినిమా థియేటర్ వాళ్ళు కూడ ఎక్కడా పోస్టర్లు అతికించకుండ చూడాలని డిప్యూటీ కమిషనర్లకు ఆదేశించారు కమిషనర్ ఆమ్రపాలి. ఒకవేళ పోస్టర్లు వేస్తే మాత్రం జరిమానా విధించాలని కమిషనర్ ఆమ్రపాలి ఆదేశించారు.

## పేరువంచ గ్రామ పంచాయితీ ఎన్టీఆర్ కాలనీ లో బజారు ని వాడుక లోకి తీసుకోనిరాండి సారూ



కల్లూరు -ప్రభాత సూర్యుడు: మండల పరిధిలో పేరువంచ గ్రామ పంచాయితీ ఎన్టీఆర్ కాలనిలో డాంబర్ రోడ్డు వద్ద ఉన్న సెవెంత్ డే చేర్చి పక్కన నుండి యన్.యస్.పి కాలువ కట్ట వరకు రోడ్డు ను వాడుక లోకి తేవాలి అనీ ఆ బజారు ప్రజలు కోరిక గతంలో పాలక వర్గాల కు పలు మార్లు విన్నవించుకున్న కొద్ది పాటి అవంతరాలు వల్ల ఆ రోడ్డును వాడుక లోకి తీస్కుని రాకపోవడం వల్ల పెద్ద పెద్ద చెట్లు పిచ్చి మొక్కలు



విపరీతంగా పెరిగినాయి కానీ ఇప్పుడు ఆ రోడ్డుకు అనుకుని ఉన్న వ్యవసాయం భూమి వారు కోతులు ఆ చెట్లపైన కూర్చొని వరి పొలం చిరాకు చేస్తున్నాయి అనీ ఆ పెద్ద పెద్ద చెట్లను జేసీబీ సహాయం తో తొలిగించి నారు కాబట్టి ఆ బజారు లో తేలిక పాటి చిన్న చిన పనుల ద్వారా వాడుక లోకి తీసుకుని రావచ్చు అనీ పంచాయితీ వారికీ ఈ పేపర్ ద్వారా తెలియచేసుకుంటున్నారు. కాబట్టి దయచేసి కల్లూరు మండల ఎంపీడీఓ ప్రత్యేక చొరవ తీసుకుని ఎన్టీఆర్ కాలనీ లో తూర్పు వైపు బజారు ను వాడుక లోకి తీసుకోని వచ్చే విధంగా పనులు పంచాయితీ కార్యదర్శి కీ చూచించాలని కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.


# రైతు గోస వినేది ఎవరు....



## వ్యవసాయ శాఖ మంత్రి గారు పంటలు కాపాడరూ పంటలు ఎండిపోతున్నయి నీరు ఇచ్చి ఆదుకోండి ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేపట్టరు



**కల్లూరు -ప్రభాత సూర్యుడు:** రైతుల సంక్షేమము దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రైతుల పక్షాన పని చేస్తుందని విశ్వాసం కల్పించుటకై 1998 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం లో భారీ మధ్య తరహా నీటిపారుదల శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరావు ప్రత్యేకమైన దృష్టి పెట్టి గిరిజన శాఖ నిధుల నుండి ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలము నుండి ఖాన్ ఖాన్ పేట రైతులకు సుమారు 250 ఎకరాలకు వంద మంది రైతులకు పంటలు సేద్యం చేసేందుకు నీటిని అందించారు. అప్పటినుండి ఎత్తిపోతల పథకం ద్వారా పంటలు పండించుకుంటూ వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. గత ఆరు నెలల పైబడి ఎత్తిపోతల పథకమునకు ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫర్మర్, దొంగలు చోరీకి పాల్పడి ట్రాన్స్ఫారం ధ్వంసం చేసి వైర్లను ఎత్తుకెళ్లారు. దీంతో ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా మారింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. వరుణుడు కరుణించటంతో వర్షాభావ పరిస్థితులను ఆధారం చేసుకొని సుమారు




ఆయకట్ట రైతులు 250 ఎకరాలు వరి నాట్లు వేసి పైరుని బతికించుకుంటూ వచ్చారు. కానీ ఇటు వర్షాలు రాక కాలువ నీళ్లు అందక పైర్లు ఎండిపోయే దశలో ఉండటంతో రైతులు బోరున విలపిస్తున్నారు. చోరీకి గురైన ట్రాన్స్ఫర్ విషయంలో ఎన్ఎస్పి అధికారులు ఇప్పటివరకు దాన్ని పట్టించుకోన్న పరిస్థితులు లేవని రైతులు ఆవేదన చెందారు. పంటలు ఎండిపోతున్న అధికారులు పట్టించుకోరా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఎన్ ఎస్ పి అధికారుల పర్యవేక్షణలో ఉన్న ఎత్తిపోతల పథకం విషయంలో అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సబబు అని రైతులు అడుగుతున్నారు. రైతులు దీనస్థితిలో వర్షపు నీరు కోసం ఆకాశము వైపు చూస్తూ బోరున వినిపిస్తున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి కళ్ళముందే పంటలు ఎండిపోతా ఉంటే కడుపు తరుక్కుపోతుందని వడ్డీలకు తీసుకువచ్చి పెట్టుబడులు పెట్టామని ఇప్పుడు పంటలు ఎండిపోతే మా పరిస్థితి ఏమిటని అన్నారు. పంటలు పండగ పోతే తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని, మా కుటుంబ జీవనం ఎలా కొనసాగుతుందని వారు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి ట్రాన్స్ఫర్మర్ మరమ్మతులు చేపట్టి రైతుల పంటలు కాపాడాలని కోరుతున్నారు. ఆరు నెలలు గడిచిన ట్రాన్స్ఫర్మర్ విషయంలో ఎటువంటి చర్యలు చేపట్టకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు ఉంటాయా...?

### ఈఈ వివరణ

### ఎన్ఎస్పి ఈ ఈ లక్ష్మీనారాయణ

ను వివరణ కోరగా దానికి సంబంధించి ఆయకట్టు రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ తీసుకొని వస్తే ఎస్టిమేషన్ వేసి ఉన్నత అధికారులు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## కల్లూరు పోషణ అభియాన్ కార్యక్రమం లో

# పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే



కల్లూరు - ప్రభాత సూర్యుడు: మార్కెట్ యార్డ్ నందు కల్లూరు ప్రాజెక్ట్ పరిధిలో చంద్రుపట్ల, పేరువంచ,చిన్న కోరుకొండ కల్లూరు మండలం సీడీపీఓ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు పోషకాహార లోపాలును తగ్గించుట గురించి మరియు శిశు మరణాలు రేటు తగ్గించుట, గర్భిణీ మహిళలు,శిశువు బరువు సరైన విదంగా వుండే ఆహార నియమాలు గురించి కల్లూరు మండలం అంగన్వాడీ టీచర్స్ కు అవగాహనా కార్యక్రమం లో సంబంధిత అధికారులు తో కలిసి పాల్గొని పలు ఆరోగ్య సూచనలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. అనంతరం కల్లూరు సీడీపీఓ ఆధ్వర్యంలో కల్లూరు మండలం నుండి 25 మందికి శ్రీమంతం, 20మంది పిల్లలకు అక్షరబ్యాసం మరియు 6 మందికి అన్నప్రాసన కార్యక్రమం లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కల్లూరు ఏయంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ ఓడి తరువాత చిన్నారులు వెళ్ళేది అంగన్వాడీ బడికి మాత్రమే. అంగన్వాడీ టీచర్స్ మరియు ఆయాలు పని తీరు చాలా గొప్పది. గర్భిణీ మహిళ లు మరియు చిన్నారులు పౌష్టిక ఆహారం పర్యవేక్షణ చాలా అవసరం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుంది



అని తెలిపి గర్భిణీ మహిళలను, చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏ.యం.సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు సీడీపీఓ జ్యోతి, తహసీల్దార్ సంబశివుడు , యం.ఏ.వో సురేష్ , ఎంపీడీఓ చంద్రశేఖర్ , మెడికల్ ఆఫీసర్, ఏ.పి.యం , పోషణ అభియాన్ కో ఆర్డినేటర్, ఏసీడీపీఓ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్ర రావు,కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు,పేరువంచ కాంగ్రెస్ నాయకులు కిసర మోహన్ రెడ్డి, పరిమి భరత్, జోనబోయిన గోపాల్ రావు, మట్టా రామ కృష్ణా తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## ప్రకృతికి, స్త్రీకి అండగా 'బహుజన బతుకమ్మ'



తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో సాంస్కృతిక పతాకగా ఎగిరిన బహుజన బతకమ్మ 2024అక్టోబర్‌తో 15వ ఏడు లోనికి అడుగు పెట్టింది. ఈ ఏట సెప్టెంబర్ 27, 2024న ఉస్మానియాలో ప్రారంభమై అక్టోబర్ 10న ముగిసే బహుజన బతుకమ్మ స్త్రీలపై అత్యాచారాలను ఖండిస్తూ, పర్యావరణ విధ్వంసాన్ని నిరసిస్తూ ఒక ఉద్యమంలా జరగనుంది. అందుకే చైతన్యయుతమైన తెలంగాణ సమాజం వివక్ష నుండి స్త్రీలను, విధ్వంసం నుంచి ప్రకృతిని రక్షించుకోవడానికి సాగుతున్న బహుజన బతుకమ్మ ఉద్యమంలో భాగం కావాలని కోరుకుంటున్నాం. ఇప్పటికే 2010లోనే పార్లమెంటులో తెలంగాణ బిల్లు పెట్టాలనే అంశంతో మొదలై వనరుల విధ్వంసాన్ని, చెరువులు-కుంటలు కూల్చడాన్ని, మద్యం మత్తును, అంటరానితనాన్ని, యురేనియం తవ్వకాలను వ్యతిరేకిస్తూ, ప్రకృతి వ్యవసాయాన్ని ఎత్తిపడుతూ వచ్చాం. ఈ ఏడు అత్యాచారాల నుంచి స్త్రీల ఆత్మరక్షణకై-పర్యావరణ పరిరక్షణలకై ఉద్యమంగా సాగుదామని పిలుపునిస్తున్నాం. ప్రకృతిని పార్వతి గానూ, స్త్రీ గాను సరిపోల్చడం మన దేశంలోని మెజారిటీ ప్రజల రివాజు. బతుకమ్మ కులమతాలకు అతీతంగా అందరూ ఆడిపాడుకునే ఒక పంటల పండుగ అయినా ప్రధానంగా ఒక ఆచార సాంప్రదాయాలు గల ప్రజలు బతుకమ్మ ఉత్సవాల్లో ప్రధాన భాగస్వాములుగా ఉంటున్నారు. పునరుత్పత్తి, -పిల్లల పెంపకం, ఇంటి పనులతో పాటు, ఉత్పత్తి-సేవా రంగాల్లోనూ స్త్రీలు ప్రధాన భూమిక పోషిస్తున్నారు. అందుకే ప్రజలు స్త్రీలకు భూమికి ఉన్నంత ఓపిక, సహనం ఉందంటారు. అలాంటి స్త్రీలపై పితృస్వామ్య దోపిడీ, -వివక్షలకు పరాకాష్ఠగా అత్యాచారాలు-, హత్యాకాండ రోజురోజుకూ తీవ్రమవుతున్నది. పితృస్వామ్యంతో పాటు స్త్రీల శరీరాలను లాభసాటి సరుకుగా మార్చి అంగట్లో అమ్ముతున్న దేశ-విదేశీ బహుళ జాతి కంపెనీల వ్యాపార సరళి స్త్రీలపై అత్యాచారాలకు ప్రధాన వనరుగా ఉంది. ఇదే దోపిడీ వర్గాలు ప్రకృతినీ కొల్లగొడుతూ, కాలుష్యం సృష్టిస్తూ భూమిని వేడెక్కిస్తున్నాయి. ప్రతి ఏటా ఏడతెగని వర్షాలకు, అదే సమయంలో కరువూ-కాటకాలకు కారణమవుతున్నారు. ఇలా ప్రకృతి విధ్వంసం, స్త్రీలపై అత్యాచారాలు దేశమంతా ఒకేసారి చుట్టుముట్టి జన జీవితాన్ని అతలాకుతుల చేస్తున్నాయి. కోల్‌కత్తాలోని ఆర్జీకార్ ప్రభుత్వ దావఖానలో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన అఘాయిత్యం వ్యవస్థాగతంగా వేళ్ళూనుకుంటున్న మాఫియా సంస్కృతిని వెల్లడిస్తూ దేశమంతా మరొకసారి చర్చనీయాంశం చేస్తుంది. అందుకే వీటిపై ఉద్యమించడం తక్షణ అంశంగానే కాకుండా దీర్ఘకాలిక లక్ష్యం కావాల్సిన అవసరం ఉందని బహుజన బతుకమ్మ భావిస్తున్నది. ఒక సమాజాభివృద్ధికి కొలమానం ఆ సమాజం లోని స్త్రీల స్థితిగతుల ఆధారంగానే తెలుసుకోవచ్చని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేర్కొన్నారు. కానీ స్త్రీ పురుష అసమానత్వం, పితృస్వామ్య పీడనలో మన దేశ మహిళలు అట్టడుగు స్థితిని ఎదుర్కొంటున్నారని ప్రపంచ ఆర్థిక వేదిక వెల్లడించింది. ప్రపంచ నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ రెండున్నర కోట్ల గర్భస్థ శిశువులు ఆడపిల్లలైన పాపానికి తల్లి కడుపులోనే చిదిమివేయబడుతున్నారని వెల్లడించారు. ఈ విషయంలో 134 దేశాలపై జరిగిన పరిశోధనల్లో మన దేశం 114వ స్థానంలో ఉందని, మనకంటే శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లు మెరుగైన స్థితిలో ఉన్నాయని వెల్లడించారు. 1901 లో 1,000 మంది పురుషులకు 985 మంది మహిళలుంటే, వంద సంవత్సరాల తర్వాత 2001లో అది 978కి పడిపోయింది. 2001 నుండి 2010 మధ్య దశాబ్ద కాలంలోనే అది 876కి దిగజారింది. ఆర్థిక అసమానతల గురించి చెప్పాలంటే మన రాష్ట్రంలో కోటీ పందొమ్మిది లక్షల మందికి భూములుంటే అందులో మహిళలు 9.12 శాతం మాత్రమేనంటున్నారు. కానీ అన్ని రంగాల్లో స్త్రీలు అభివృద్ధిలో దూసుకుపోతున్నారని భావిస్తున్న సమయంలో ఈ గణాంకాలు మనల్ని ఎంతగానో వణికిస్తున్నాయి. పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులు ఆధారంగా ఎన్‌సిఆర్‌బి వెల్లడించిన వివరాల ప్రకారం ప్రతిరోజు 77 మంది స్త్రీలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. షెడ్యూల్డ్ కులాలు-తెగలపై జరుగుతున్న కేసుల్లో 1989 ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని పలు సెక్షన్లు జత చేయాలనే పట్టింపే లేకుండా పోతున్నది. ఎందుకంటే తరచుగా ఇలాంటి నిమ్న కులాలు, జాతుల వారిని అన్ని నిబంధనలు ఉల్లంఘించి దొంగతనాలు కారణం చూపి పోలీసులు కూడా సులభంగా వేధిస్తుండడం, అది తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో మరణాల దాకా పోవడం మనం చూస్తూనే ఉన్నాం. రోజురోజుకు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నిరోధించడానికి 2012లో తెచ్చిన పోస్కో చట్టం ద్వారా 1,023 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పర్చి త్వరితగతిన విచారణ పూర్తి చేయాలనుకున్నా, ఇప్పటికీ 597 కోర్టులు మాత్రమే పనిచేస్తున్నాయి. ఆన్‌లైన్ ఇన్వెస్టిగేషన్, ట్రాకింగ్ సిస్టమ్, ఫోరెన్సిక్ లాబరేటరీ, పాన్ ఇండియా హెల్ప్ లైన్, బాధితులకు వసతి గృహాలు, 33 శాతం ఆడ పోలీసుల నియామకం ఇలా ఏ ఒక్కటి ఆచరణ రూపం తీసుకోలేదు. నిర్భయ ఫండ్స్‌లో కేవలం 39శాతం నిధులే ఖర్చు పెట్టబడ్డాయని ఆరోపణలు ఉన్నాయి. ఏదో ఒక సంఘటన జరిగినప్పుడు గగ్గోలు పెట్టడం తప్ప విద్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పంట పొలాల్లో, కుటుంబాల్లో వేధింపులు, కుటుంబ హింస లాంటి అంశాల్లో మన దేశ పరిస్థితి ఏమంత మెరుగ్గా లేదు. స్త్రీలపై నేరాల పెరుగుదలలో మద్యం, గంజాయి, మాదక ద్రవ్యాలు, బూతు మీడియా, సులభ పద్ధతుల్లో కొందరికే సమకూరుతున్న సంపద, క్లబ్బులు, పబ్బులు అన్నీ పాత్ర వహిస్తున్నాయి. పైగా స్త్రీలు అబలలు, విలాస వస్తువులనే భూస్వామ్య-సామ్రాజ్యవాద విష సంస్కృతి వేళ్లూనుకొని ఇలాంటి దుర్మార్గాలన్నీ సర్వసాధారణమైపోయాయి. ఒక్క సినిమా రంగమే కాదు, అన్ని రంగాల్లోనూ అవకాశాల కోసం స్త్రీలను లొంగదీసుకోవడమనే కాస్టింగ్ కౌచ్ పద్ధతి సర్వసాధారణమైపోయింది. ప్రపంచంలోనే దేశ ప్రతిష్ఠను పెంచిన మల్లయోధులైన వారు సైతం లైంగిక వేధింపులకు అతీతం కాలేకపోతున్నారు. ముంచెత్తుతున్న వరదల్లో అత్యాచారాలు, అఘాయిత్యాల పాలవుతున్న స్త్రీల కన్నీళ్లు కలిసి పారుతున్న సమయంలో పకృతిని, స్త్రీలను కాపాడుకునే లక్ష్యంగా సాగుతున్న బహుజన బతుకమ్మ ఉద్యమంలో యావత్ తెలంగాణ సమాజం భాగం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. లౌకిక-ప్రజాస్వామిక-విప్లవ శక్తులు ఈ ఉద్యమానికి అండగా నిలబడాలని కోరుతున్నాం.